


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం 14 సెప్టెంబరు 2025 పేజీలు 8









## ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటా

ప్రకాశం జిల్లా 39వ కలెక్టర్‌గా పి.రాజాబాబు బాధ్యతలు

శుభాకాంక్షలు తెలిపిన జేసి, అధికారులు, వివిధ వర్గాల ప్రజలు

8 లో...



## ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేస్తా

బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వెల్లడి

వేదమంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికిన జిల్లా అధికారులు

8 లో...

# చంద్రన్న పాలనలో ప్రజలంతా ఆనందం

**ఆర్థిక లోటులోనూ సూపర్ సిక్స్ పథకాలు అమలు**

**ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత**

**13 మందికి రూ.22 లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడుప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పాటుపడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ ఇలా హామీలన్నీ ఏడాదిలోనే అమలు చేశాం. ఎన్నికల్లో చెప్పాం కాబట్టి, ఎన్ని కష్టాలున్నా అన్ని హామీలు అమలు చేస్తాం. ఆటో డ్రైవర్లకి దసరా నాడు రూ. 15 వేల ఆర్థిక సాయం అందిస్తాం. జగన్ మట్టి ముంత ఇచ్చి రాగి చెంబు లాక్కునే




రకం, నాడు జగన్ ఆటో డ్రైవర్లకి ఏడాదికి రూ.10 వేలిచ్చి, జరిమానాలు పేరుతో రూ.30 వేలు లాక్కున్నారు. సంక్షేమం పేరుతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు. చంద్రబాబు నాయుడు ఏం చేసినా ప్రజల శ్రేయస్సుకే, జగన్ ఏం చేసినా అందులో మోసం, దోపిడీ ఉంటుందని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఏపి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా తమ్మిశెట్టి రమాదేవి

**ఎమ్మెల్యే దామచర్లను కలిసి కృతజ్ఞతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా తమ్మిశెట్టి రమాదేవి నియమితులయ్యారు. పదవి రావడానికి సహకరించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. జిల్లాలోని వడ్డెర కులస్తులను ఏకతాటిపైకి తెచ్చేందుకు కృషి చేస్తానని, వడ్డెర కులంలోని సమస్యలను శాసనసభ్యులు జనార్ధన్ దృష్టికి తీసుకొని వచ్చి వాటి పరిష్కారంతో పాటు వారి అభివృద్ధి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు, వడ్డెర సంఘం సీనియర్ నాయకులైన కుంచాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల నూతన ఎస్పీగా ఉమామహేశ్వర్



సూర్యప్రతినిధి, బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం శనివారం 14 జిల్లాలకు నూతన ఎస్పీలను నియమించింది. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా ఎస్పీగా ఉమామహేశ్వర్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్పీ తుషార్‌డూడీ చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. సిఐడిలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఉమామహేశ్వర్ జిల్లాకు వచ్చారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత ఉమామహేశ్వర్ మూడవ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. కేవలం రెండు రోజుల్లోనే జిల్లాలో ఎస్పీ, కలెక్టర్ బదిలీలు జరగడం గమనార్హం.

## ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు నియమితులైయ్యారు. ఇక్కడ పని చేస్తున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ విజయనగరం జిల్లాకు బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అన్నీ జిల్లాల ఎస్పీలను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ క్రమంలో ఇక్కడ పని చేస్తున్న ఏఆర్ దామోదర్ విజయనగరం జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. తిరుపతి ఎస్పీగా పని చేస్తున్న హర్షవర్ధన్ రాజు ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. త్వరలో ప్రకాశం జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు చేపట్టనున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## రైతులకు యూరియా పంపిణీ చేసిన జడ్పిటిసి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: యూరియా కోసం రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అందరికీ యూరియా అందుబాటులో ఉందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలిపారు. ఈ మెరకు శనివారం నిజాంపట్నం వ్యవసాయ పరపతి సంఘం కు వచ్చిన యూరియాను మరియు అముదాలపల్లిలో రైతు సేవ కేంద్రంకు వచ్చిన యూరియాను రైతులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా రైతులకు అందించడంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచారన్నారు. రెండు గ్రామ పంచాయితీలలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం వ్యవసాయ సొసైటీ అధ్యక్షులు మైలానరేష్ యాదవ్, బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు, నర్రా సునీల్, నర్రా సుందరయ్య, టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరకా నాగరాజు, కన్నేటి శ్రీనివాసరావు, విఏఏ నాగమణి, రైతులు పాల్గొన్నారు.




## ఎక్సైజ్ అధికారులతో అవగాహన సదస్సు


నిజాంపట్నం, మేజర్ న్యూస్: మాదకద్రవ్యాలు యొక్క అక్రమ రవాణా, దుర్వినియోగం వాటి వాడకం వలన ప్రజలకు కలిగే అనర్ధాలు గురించి నగరం ఎక్సైజ్ సీఐ మార్టూరి శ్రీరాం ప్రసాద్ ప్రజలకు అవగాహన కలిగించారు ఈ సందర్భంగా శనివారం మండలంలోని కూచినపూడి సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రజల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కేర్ కమిటీ ఫర్ ఆల్కహాల్ ఎవర్నెస్ అండ్ రెస్పాన్స్ ఎడ్యుకేట్యు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ యొక్క అమ్మకం, కొనుగోలు, రవాణా గురించి అవగాహన తో పాటు డ్రగ్స్ రవాణా గురించి మీకు తెలిసిన యెడల కంట్రోల్ రూమ్ నెంబర్ 1440 కి లేక నగరం ప్రొహిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నెంబర్ 94904 55599 కి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాగేశ్వరావుకు నివాళులర్పించిన అశోక్ బాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని పెదపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కుంపటి నాగేశ్వరావు గురువారం రాత్రి గుండెపోటుతో అకాల మృతి చెందారు. శనివారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు పార్థివ దేహాన్ని సందర్శించి,శ్రద్ధాంజలి ఘటించి,మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకటలలితమల్లేశ్వర రావు, పెదపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు రవిబాబు మరియు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులున్నారు.

## జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దార్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వినోద్ కుమార్‌ను భట్టిప్రోలు మండల తహసిల్దారు మర్యాద పూర్వ కంగా కలిశారు.శనివారం జిల్లా కేంద్ర మైన బాపట్లలో కలెక్టర్ ను ఆయన చాంబర్లో కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఈయన వెంట భట్టిప్రోలు మండల డిప్యూటీ తహసీల్దారు శాంత లక్ష్మి ఉన్నారు.

# ప్రజా రంగాల మహాసభలను జయప్రదం చేయండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజా రంగాలు అంగనవాడి రాష్ట్ర మహాసభలు, జిల్లా సిఐటి యు మహాసభలు, ఆల్ ఇండియా సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పిలుపునిచ్చారు. శనివారంవెలిగండ్ల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఓపెన్ స్టడీ సర్కిల్ మండల సిఐటియు కో కన్వీనర్ కె.ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగిన సందర్భంగావారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రీన్ కార్మికులకి 29 నెలలకు, వెలుగు వ్యానిమేటర్స్ కురెండు నెలల నుంచి, పాఠశాల ఆయాలకి మూడు నెలల నుంచి, మధ్యాహ్నం భోజన కార్మికులకు ఎనిమిది నెలల నుంచి జీతాలు రాలేదని, అలాగే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లు నిజ వేతనంతో బతకాలంటే కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగనవాడి మినీ సెంటర్ టీచర్కుపదో తరగతి అర్హత ఉండి మిగిలిపోయిన మినీ సెంట్రర్స్ మెయిన్ సెంట్రర్లా మార్చాలని, ఈవో ఏలకు వ్యక్తిగత అకౌంట్లో జీతాలు విడుదల చేయాలని, కాలపరిమితి సర్కిల్లో రద్దు చేయాలని, ఈవోఎల యాప్‌లన్ని రద్దుచేసి ఒకే యాప్ కింద చేయాలని, ఉచిత సెల్ ఫోన్లు ఇచ్చి, రీఛార్జ్ చేపించాలని, కుకింగ్లకు వంట పాత్రలు ఇవ్వాలని, గ్యాస్ ఉచితంగా సరఫరా చేయాలని వారన్నారు. ఈనెల 20, 21న ఒంగోలులో అంగన్వాడి రాష్ట్ర మహాసభలు, నవంబర్ 7, 8, 9 జిల్లా సిఐటియు మహాసభలు దర్శి, డిసెంబర్ 31 నుంచి జనవరి 2026, 4 వరకు ఆలిండియా సిఐటియు మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జి.నాగమ్మ, కే.వరలక్ష్మి, రాయల రమాదేవి, కాకర్ల నాగేశ్వరి, బొప్పరాజు నాగమ్మ, కే.చెన్నయ్య, తిరుపతయ్య, గోపాలు, ప్రభావతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగపరుచుకోవాలి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: ఈనెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు సంతనూతలపాడు మండలంలో ఆయా గ్రామాల్లో పశువులు, దూడలకు, వైరస్ నివారణకు చేపట్టే గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని పశు పోషకులు సద్దునియోగపరుచుకోవాలని సంతనూతలపాడు మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కె.అనురాధ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నాలుగు నెలల దూడల నుండి అన్ని రకాల పశువులకు ఈ క్యాంపులో గాలికుంటు వ్యాధి టీకాలను ఆయా గ్రామాల్లో పశువైద్య బృందం వారి గృహాల వద్ద వేయనున్నట్టు ఆమె తెలిపారు. ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు మండలంలోని మద్దులూరు, రుద్రవరం, ఏండ్లూర్ గ్రామాల్లో పశువులకు ఈ గాలికుంటు టీకాలను వేయనున్నట్టు పేర్కొన్నారు. 18, 19 తేదీల్లో చిలకపాడు, మంగమూరు, లక్ష్మీపురం గ్రామాల్లో, 20వ తేదీన బొడ్డు వారి పాలెం, చంద్ర పాలెం గ్రామాల్లో 22, 23 తేదీల్లో గంగవరం, కొనగాని వారి పాలెంలలో 24, 26 తేదీల్లో గుమ్మలంపాడు, గుడిపాడు, చలప్పా లెం గ్రామాల్లో, 27, 30 తేదీల్లో ఎనికపాడు, గురువారెడ్డి పాలెం, మైనంపాడు, గ్రామాల్లో, అక్టోబర్ 1 నుండి నాలుగో తేదీ వరకు పి.తక్కెళ్ళపాడులో, అక్టోబర్ 6 నుండి 9వ తేదీ వరకు సంతనూతలపాడులో, అక్టోబర్ 10 నుండి 13వ తేదీ వరకు ఎం. వేములపాడు, మట్టి పాడు గ్రామాల్లో, అక్టోబర్ 14, 15వ తేదీల్లో సంతనూతలపాడు మండలంలోని కామేపల్లి వారి పాలెం గ్రామములో దూడలు, పశువులకు, గాలికుంటు వ్యాధి టీకాలను వేయనున్నట్టు మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ అనురాధ వెల్లడించారు.

## రైతులకు యాజమాన్య పద్ధతులపై శిక్షణ




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో రైతులకు ఖరీఫ్ పంటలలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రధానపొలంలో పంటలు సాగు చేయనప్పుడు తప్పనిసరిగా విత్తన శుద్ధిచేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏడిఏ మార్కాపురం బాలాజీ నాయక్ మాట్లాడుతూ రబి 2025 సంవత్సరానికి నల్లబర్లీ పొగాకు సాగును ప్రభుత్వం వారు నిషేధించారు. రైతులు ఎవరూ కూడా నల్లబర్లీ పొగాకు సాగుచేయకూడదని సూచించారు. తెల్లబర్లి పొగాకు సాగుకూడా కంపెనీ వారితో ముందస్తు ఒప్పందం చేసుకొని మాత్రమే సాగుచేయాలని, ముందస్తు ఒప్పందం లేని పక్షమున ప్రభుత్వం వారు గాని వ్యవసాయ శాఖ వారు గాని బాధ్యులు కారని తెలిపారు. యూరియాకు బదులుగా నానో యూరియాను రైతులు అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, గ్రామ వ్యవసాయ సహాయకులు మల్లికార్జున్, తుమ్మలచెరువు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రైతులను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: ఖరీఫ్‌లో రైతులకు కావాల్సిన ఎరువులు అందించే విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము విమర్శించారు. శనివారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని రైతులకు కావలసిన ఎరువులు పూర్తిస్థాయిలో అందిస్తున్నామని మోసపూరిత ప్రకటనలు చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు.ఎరువులు అందుబాటులో లేక ఎరువుల కోసం రైతు బారులు తీరి నిల్చుంటు న్నారని ఎరువులు కోసం తన్నుకునే పరిస్థితులు కూడా దాపురిస్తుంటే ప్రభుత్వం మాత్రం ఎరువులు పూర్తిస్థాయిగా అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంది అన్నారు. ఎరువులు అందుబాటులో లేక రైతులు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని సకాలంలో ఎరువులు వేయక పైరుల ఎదుగుదల కూడా తగ్గిపోయిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఒక్కో రైతుకు ఒక బస్తా బస్తా ఎరువు మాత్రమే అందిస్తున్నారని ఎక్కువ మొత్తంలో పంటల సాగు చేసే రైతులు ఒక్క బస్తా ఎరువులు ఏ విధంగా వినియోగించుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరత ఉన్నప్ప టికీ దానిని రైతులకు వివరించకుండా ఎరు వులు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం చెబుతుందని ఇది ఎంత మాత్రం సహితం కాద న్నారు. ఎరువులు సమృద్ధిగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనుకు ఎరిక్షన్ ఘన సత్కారం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీను మాస్టర్‌ను గూడూరి ఎరిక్షన్ బాబు సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల ఉపాధ్యాయుడు మండ్ల శ్రీనివాసులుకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైనందుకు యర్రగొండపాలెం నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శాలువాతో సత్కరించారు. తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘంలోని ఉపాధ్యాయుడికి అవార్డు రావడం ఎంతో సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌యుఎస్ డివిజన్ బాధ్యులు ఎస్.కె. రెహమాన్, బాలగురువులు, ప్రసాద్, ముర్తుజా, సుధాకర్ రెడ్డి, బురానీ పీర తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నేత వెంకట్రావు తల్లి లక్ష్మమ్మకు పలువురు ఘన నివాళులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో శనివారం టిడిపి నేత బొడ్డు వెంకటరావు తల్లి సాంబ లక్ష్మమ్మకు పలువురు టిడిపి నేతలు ఘన నివాళులు అర్పించారు. సాంబ లక్ష్మమ్మ (90) గుండెపోటుతో మృతి చెందారు. టిడిపి నాయకులు సాదినేని శ్రీరామమూర్తి, వెంకట్రావు, సుబ్బారావు, పి.ఇంద్రబాబు, బి.ఎల్లమంద, ఎం.వెంకటేశ్వర్లు, చెరుకూరి వెంకటసుబ్బయ్య, బొడ్డు వెంకటస్వామి, కొప్పోలు శ్రీనివాసరావు, మద్దిరాల శ్రీనివాసరావు తదితరులు సాంబ లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. లక్ష్మమ్మ కుమారులు వెంకట్రావు, శ్రీనివాస రావులకు వారు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కలెక్టర్‌కు తాహసీల్దార్ చిరంజీవి శుభాకాంక్షలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా శనివారం నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ రాజా బాబును కార్యాలయంలో మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
14 సెప్టెంబర్ 2025



# పామూరులో ప్రతి పంచాయతీపై టిడిపి జెండా ఎగరేస్తాం




**ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపిన బొల్లా నరసింహారావు**

**కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని ఘనంగా సత్కరించిన నూతన మండల అధ్యక్షుడు**

**తండ్రి బొల్లా మల్యాద్రి చౌదరి కృషిని గుర్తించిన ఎమ్మెల్యే**

**ఆనందం వ్యక్తం చేసిన కుమారుడు**

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి పంచాయతీలోనూ తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయడమే నా లక్ష్యం. చిన్న వయసులోనే నన్ను గుర్తించి మండల అధ్యక్ష బాధ్యత అప్పగించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని కొత్తగా నియమితులైన మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అన్నారు. శనివారం కనిగిరిలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. నా తండ్రి కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రి చౌదరి పార్టీ కోసం చేసిన కృషిని గుర్తించి నన్ను ప్రోత్సహించారు. ఆ విశ్వాసానికి తగినట్లుగా పార్టీ బలపడేందుకు రానున్న స్థానిక ఎన్నికల్లో నిరంతరం కృషి చేస్తాను అని నరసింహారావు స్పష్టం చేశారు. పామూరు నుంచి పలువురు టిడిపి నాయకులు కనిగిరికి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్,టిడిపి నేతలు ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, యిర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, మండ్ల రమణయ్య, పాలపర్తి రమణయ్య, పిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి టీచర్స్ ఫెడరేషన్ వినతి

**సంఘం జోనల్ కార్యాలయం ప్రారంభం**




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నిరసన వారంలో భాగంగా శనివారం గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోకరెడ్డిని కలసి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమములో ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.యోహాన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి.సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి కె.మల్లికార్జున రావు, జిల్లా ఆడిట్ కన్వీనర్ శోభన్ బాబు, గిద్దలూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్డీఎల్ నారాయణరావు, ఎస్.రంగస్వామి, రాచర్ల ప్రధాన కార్యదర్శి కే.రమేష్‌బాబు, కొమరోలు ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్‌శర్మ, ఏపిటిఎఫ్ సభ్యులు పాల్గొని ఉన్నారు. తదనంతరం ఉదయం 10 గంటలకు గిద్దలూరులో అగ్రికల్చర్ ఆఫీసు ఎదురుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన జోనల్ కార్యాలయము జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులచే ప్రారంభించారు. తర్వాత జోనల్ కన్వీనర్ సుబ్బరాయుడు అధ్యక్షతన మూడు మండలాల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. గిద్దలూరు మండలం అధ్యక్షులుగా పి.జగజీవన్‌కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఎన్టీల్ నారాయణరావు, రాచర్ల మండలం అధ్యక్షునిగా ఎల్వి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె రమేష్ బాబు, కొమరోలు మండల అధ్యక్షుడిగా జి.నరసింహారావు,ప్రధాన కార్యదర్శిగా జి.శ్రీధర్‌శర్మని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లాప్రధానకార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లా డుతూ ఉద్యోగస్తులకు పెండింగా ఉన్నటువంటి డిఏలను, 11వ పిఆర్సి అరియర్స్‌ను, 2003 డిఎస్సి వారిని 57 మెమో ప్రకారము ఓపిఎస్‌గా పరిగణించాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రకౌన్సిలర్ ఎం.యోహాన్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమ చరిత్రను ఉపాధ్యాయులకు వివరించారు. జిల్లా ఆడిట్ కన్వీనర్ శోభన్ బాబు మాట్లాడుతూ డీఎస్సీ వారికి వెంటనే పోస్టింగ్ ఇచ్చి జూనియర్ కాలేజీలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. జోనల్ కన్వీనర్ టి.సుబ్బరాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెస్మెంట్ విధానాన్ని తొలగించాలని పాత పద్ధతిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని యాప్‌లను తొలగించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొండేపిలో పార్టీ కార్యక్రమాలు భేష్

**ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్‌ను అభినందించిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డిని విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్‌లో కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు పార్టీ కార్యక్రమాలు ఇన్చార్జి శ్రీపతి సతీష్ వివరించారు. ఇటీవల జరిగిన కొండేపి పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ వేసిన తర్వాత జరిగిన పరిణామాలు సవినియంగా షర్మిల రెడ్డికి సతీష్ వివరించారు. అనంతరం తమ పార్టీ పనిపట్ల సంతృప్తిని వ్యక్తం చేసి చివరగా రాహుల్ గాంధీని ప్రధానినీ చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని షర్మిళా రెడ్డి సూచించారని సతీష్ తెలిపారు.

## భార్యను అతి కిరాతకంగా చంపిన భర్త

**ఆపై ఆత్మహత్యకు పాల్పడ్డ భర్త**

మర్రిపూడి, మేజర్ న్యూస్ : కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకొని గొంతు కోసి అతి కిరాతకంగా చంపిన సంఘటన మర్రిపూడి మండలం రేగలగడ్డ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మర్రిపూడి జయమ్మ(45) పై అనుమానం పెంచుకున్న భర్త నారాయణ తెల్లవారుజామున నిద్రపోతున్న సమయంలో గొంతు కోసి అతికిరాతకంగా చంపారు. అనంతరం నారాయణ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నారాయణను 108 వాహనంలో హుటాహుటిన పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన వైద్యులు నారాయణ పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**ఒంగోలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకట్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని మంచికలపాడు గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామస్తులందరూ సభ నిర్వహించి బెల్టు షాపులను తొలగించాలని తీర్మానం చేసి బెల్ట్ షాపులపై దాడి చేసి తొలగించిన నేపథ్యంలో శనివారం మంచికలపాడు గ్రామాన్ని ఒంగోలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూప రింటెండెంట్ వెంకట్‌తో పాటు చీమకుర్తి ఎక్సైజ్ ఎస్.ఐ., నగేష్ సందర్శించారు. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వెంకట్ మాట్లాడుతూ గ్రామంలో తీర్మానం చేసుకొని బెల్టు షాప్ తొలగించడం, మిమ్మల్ని చూసి ప్రక్క విలేజ్ వాళ్ళు నేర్చుకోవాలన్నారు. మంచికలపాడు గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని మహిళలు, గ్రామస్తులు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి తెలియజేయటంతో, ప్రతి వారం మంచికలపాడు గ్రామాన్ని ఎక్సైజ్ పోలీసులు సందర్శిస్తారని, ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తమకు సమాచారాన్ని అందజేయాలని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్‌కు బానిసై అనారోగ్యం పాలైతే, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని, ఆ పేషెంట్‌కు ఉచితంగారిమ్స్‌లో ప్రత్యేకంగా చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరికల నాగేశ్వరరావు, మంచికలపాడు టిడిపి పార్టీ గ్రామ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీనివాసరావు, నీటి సంఘ అధ్యక్షులు చలవాది శ్రీనివాసరావు, అత్యాల ఏసోబు, టిడిపి బూత్ కన్వీనర్ పొన్నపల్లి వెంకటరావు, పొన్నపల్లి సుబ్బారావు, ఉల్లి సుబ్బారావు, ఎస్. సుబ్బారావు, కోరా సుబ్బారావు, పొన్నపల్లి ఏడుకొండలు, మాజీ సొసైటీ అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చలువాది శేషమ్మ, ఏ. మల్లీశ్వరి, ఉల్లి రాదా పొన్నపల్లి సునీత, ఆదిలక్ష్మి రమణ వెంకట సుబ్బులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి అందజేత





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ పర్యవేక్షణలో, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయుడుపాలెం గ్రామానికి చెందిన కటారు వెంకట్రావు, ముటుకుల గ్రామానికి చెందిన గ్రంధిశీల చంద్రశేఖర్‌లకు వారి సెల్‌ఫోన్లు పోలీస్ అధికారులు అందజేశారు. ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరిదైనా సెల్‌ఫోన్ పోయినట్లయితే సిఈఐఆర్ పోర్టల్ లేదా సంచార్ సాతి యాప్ ద్వారా నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి తిరిగి అప్పగించినందుకు వెంకట్రావు, చంద్రశేఖర్ ఎస్సై సంపత్ కుమార్‌కు అలాగే పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## వద్దన్నా బర్లీ పొగాకు సాగు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతా నాగులవరం, తర్లుపాడు, తాడివారిపల్లి గ్రామాలలో ఐటిసి కంపెనీ వారి వైట్ బర్లి (వినుకొండ బర్లి) పొగాకు నాట్లు చేపట్టటం జరుగుతుంది. ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం 2025 సంవత్సరానికి నల్లబర్లి పొగాకు సాగు నిషేధించారు. రైతులు ఎవరైనా తెల్లబర్లీ పొగాకు సాగు చేయదలుచుకున్న వారు కంపెనీ వారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు ఒప్పంద పత్రములు తప్పనిసరిగా తీసుకొనవలెను. ఒప్పంద పత్రములు లేకుండా సాగు చేసిన పొగాకును కొనుగోలు చేయుటకు ప్రభుత్వం వారికి, వ్యవసాయ శాఖ వారికి ఎటువంటి బాధ్యత వహించదు. తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరం తర్లుపాడు, తాడివారిపల్లి, గ్రామాలలో కేవలం తెల్లబర్లి పొగాకు మాత్రమే రైతులు నాట్లు వేస్తున్నారు. తర్లుపాడు మండలంలో నల్లబర్లీ పొగాకు రైతులు సాగు చేయుట లేదు. రైతులందరూ ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం నిర్దేశింపబడిన కంపెనీల ఒప్పంద పత్రాలు తీసుకొని మాత్రమే తెల్లబర్లీ సాగు చేయవలసిందిగా వ్యవసాయ శాఖ ద్వారా తెలియజేశారు. నల్లబర్లి పొగాకును ఎట్టిపరిస్థితుల్లో రైతులు సాగు చేయరాదు.

## చుండూరు రవిని కలసిన వైవి గౌతమ్ అశోక్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవి కుమార్‌ని వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి వైవి గౌతమ్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాలు అందజేసి ఈ పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైవి గౌతమ్ అశోక్‌తో పాటు తన సోదరుడు అభిలాష్ యాదవ్, కంచర్ల సురేష్, ఎం యశ్వంత్, రఘురాం కాశిలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన కలెక్టర్ వినోద్‌కుమార్‌ని కలసిన తహశీల్దార్ ప్రభాకర రావు



చిన్నగంజాం, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినోద్ కుమార్‌ని శనివారం కలెక్టరేట్ కార్యాలయం నందు చిన్నగంజాం మండల తహశీల్దార్ జె.ప్రభా కరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com



# కుటుంబ సాధికార సభ్యులే పార్టీకి మూల స్తంభాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి గ్రామాల్లో ఉంటున్న కెఎస్ఎస్ సభ్యులు క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీకి ఎల్లప్పుడూ మూల స్తంభాలుగా అండగా ఉన్నారని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కెఎస్ఎస్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలుపరిచి రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మేలు కలిగేలా చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు కలగడాన్ని జీర్ణించుకోలేకపోతున్న వైసీపీ శ్రేణులు పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వైసిపి చేస్తున్న అసత్య ఆరోపణలను కే ఎస్ ఎస్ సభ్యులు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలని అన్నారు. ఈ క్రమంలో నిర్మాణం పూర్తి అయ్యి ప్రారంభానికి ఉన్న గన్నవరం బ్రిడ్జిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు సాల్మన్ రాజ్, బొప్పరాజు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, ఏరువ చెంచి రెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రజల ఇబ్బందులు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో రోడ్లకు ఇరు వైపులా తోపుడు బండ్లు ఉండటం వలన ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలి. బండ్లదారుల జీవనానికి న్యాయం జరుగుతూనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. పామూరు పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితిని సహించబోమని పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గించేలా తగిన ప్రదేశాలను గుర్తించి బండ్లను తరలించే చర్యలు చేపట్టాలి అని స్పష్టం చేశారు. తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు, సిఐ బీమా నాయక్, ఎస్సై టి.కిషోర్ బాబు, పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి పాల్గొన్నారు. టిడిపి పామూరు మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అలాగే టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, నొస్సం నాగేంద్ర చారి, మెంటా నరసింహారావు, పిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా వినాయక నిమజ్జనం





- విద్యుత్తు దీపకాంతులతో వేడుకగా ఊరేగింపు
- అలరించిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచిన ఎన్టీఆర్ విగ్రహం
- బాణసంచాతో దద్దరిల్లిన నాగులపాడు, అద్దంకి పట్టణం
- నాగులపాడు తెలుగు యువత ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులపాడు గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన 20వ వినాయక నిమజ్జనం మహోత్సవ కార్యక్రమం శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అద్దంకి పట్టణంలోని రాజీవ్ కాలనీ సమీపంలో ప్రత్యేకంగా విద్యుత్తుతో అలంకరించిన వాహనంపై వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. డీజే సౌండ్ల మధ్య యువత కేరింతలు కొట్టారు. ప్రత్యేక వాహనాలపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్, చంద్రబాబు, బాలకృష్ణ, మంత్రి లోకేష్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. బాణసంచాతో అద్దంకి పట్టణం దద్దరిల్లింది. ఈ నిమజ్జన కార్యక్రమాని చూసేందుకు పట్టణంలోని ఆయా ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ ఎత్తున మహిళలు నామ్ రహదారిపైకి వచ్చారు. సాయంత్రం 7 గంటలకు రాంనగర్ సమీపంలోని రాజీవ్ కాలనీ వద్ద నుండి రాంనగర్, బంగ్లా రోడ్డు, పాత బస్టాండ్ సెంటర్, పోతురాజుగండి, భవాని సెంటర్ మీదుగా గుండ్లకమ్మ వరకు ఊరేగింపు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రూ 9 లక్షల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం, అమృతలూరు,పెదపూడి గ్రామానికి చెందిన మరియు వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామానికి చెందిన వారు అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చేరారు.వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ ను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచిఅమృతలూరు గ్రామంకు చెందినమండవ రమాదేవి కి రూ 4,50,000 లు పెదపూడి గ్రామంకు చెందినకుర్రా పూర్ణ కుమారి కి రూ 3,50,000 లు పెరవలిపాలెం గ్రామానికి చెందిన గుర్రంశెట్టి వెంకట కిషోర్ కు రూ 1,20,000 లు, ఎల్ ఓ సి ల రూపం లో రూ.9,20,000 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు శనివారం అందించారు.



## నూతన కలెక్టర్‌కు జనసేన అభినందనలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు.



## కలెక్టర్‌ను కలసిన ఏ.పీ.వోల అసోసియేషన్ కమిటీ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా విధులలో చేరిన జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వారిని ప్రకాశం జిల్లా ఏపిఓల అసోసియేషన్ కమిటీ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జీవరత్నం, ఉపాధ్యక్షులు కొండయ్య, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ వర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు, గురువర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రణభేరి కరపత్రాలు ఆవిష్కరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఈనెల 15వతేది నుండి 19వరకు నిర్వహించనున్న యుటిఎఫ్ రణభేరి ప్రచారబైక్ జాతా కార్యక్రమ కరపత్రాలు మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు బోడప్రసాద్, యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు.



## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం డైరెక్టర్‌గా శేష బ్రహ్మాచారి

పర్చూరు, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా శేష బ్రహ్మాచారి విధేయత పార్టీ పట్ల నిబద్ధతగా పనిచేసిన నేతకు కూటమి ప్రభుత్వంలో అరుదైన గౌరవం లభించింది. పర్చూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మాచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర డైరెక్టర్‌గా నియమించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేష బ్రహ్మాచారికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.



## ఎవరు చేయాల్సిన విధులు వారే చేయాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బందికి కేటాయించిన పనులు ఆయా శాఖ మండల అధికాలకే పరిమితమవ్వాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహ రమణమూర్తి పేర్కొన్నారు. ఎవరు చేయాల్సిన పనులు వాళ్లే చేయాలి అంతే తప్ప అన్ని పూసుకోకూడదు. సచివాలయ సిబ్బంది మండల అధికారి చేయాల్సిన పని మీరు చేయకూడదు, పద్ధతులు మార్చుకోవాలి, తెలియక పోతే నేర్చుకోండి అంటూ ఇంచార్జ్ ఎంపీడీవో సూచించారు.

## గణేష్ ఉత్సవకమిటీ బుజ్జికి సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బెంగుళూరు నగరంలోని మడివాలా ప్రాంతంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహంవద్ద శనివారం బెంగుళూరు నగర మేయర్ మంజు నాథరెడ్డితో మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ బుజ్జి(సర్పంచ్) పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి వడ్డించారు. అనంతరం ఉత్సవకమిటీ ప్రతినిధులు మేయర్ మంజు నాథరెడ్డి సమక్షంలో బుజ్జిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడివాల నాయకులు మునిరాజ్, ఓయు రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించాలి - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా అధికారులతో సమావేశమై వివిధశాఖల అధికారులను పరిచయం చేసుకుంటూ, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో, నిజాయితీతో, బాధ్యతతో విధులను నిర్వర్తించాలని, అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే ఆర్జీలను సంబందిత శాఖల అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని జవాబుదారీతనంతో అర్జీదారులకు సంతృప్తికరమైన పరష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆ దిశగా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిష్కారం కాని సమస్య అంటూ ఉండదని, ఆ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్రంగా పరిశీలన చేసి వాటి పరిష్కార మార్గాలు, సమస్య మూలలు తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు, అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీ.బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత

**33మందికి రూ.27లక్షల38వేలు సిఎం రిలీఫ్ మంజూరు**

**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. నియోజకవర్గంలోని 33 మందికి రూ 27 లక్షల 38 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరు అయ్యింది. శనివారం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు నగదు చెక్కులను ఎమ్మెల్యే దామచర్ల పంపిణీ చేశారు. పేదల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలు కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తుందని తెలిపారు. పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తల ఉన్నారు.

## హెల్మెట్ ధరించటం ప్రతి ఒక్కరి బాధ్యత

**- అమ్మ ఫౌండేషన్ పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణి**

**- హెల్మెట్లను అందచేసిన ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో 'అమ్మ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.బోనేని వెంకటేశ్వర్లు గిద్దలూరు సర్కిల్ పరిధిలోని రాచర్ల, గిద్దలూరు, కొమరోలు పోలీసులకు హెల్మెట్లు, వాటర్ బాటిల్లు, క్యాప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్లు పంపిణి చేసిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయమని పోలీస్‌శాఖ, ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, బిజ్జం రవీంద్రా రెడ్డి, రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గోనా చెన్నకేశవులు, రాచర్ల మండల టీడీపీ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది, టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ వినోద్‌కుమార్‌కు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శుభాకాంక్షలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేషన నరేంద్రవర్మరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే వాటిపై చర్చించారు. బాపట్ల జిల్లాకు ఉత్తమ సేవలు అందించి మంచి కలెక్టర్‌గా పేరు పొందాలని ఎమ్మెల్యే కోరారు. కూటమి నాయకులు, అధికారులు ఉన్నారు.

## గ్రామాల సుందరీకరణ, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ముత్తుముల



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గౌతవరం గ్రామంలో రూ. 23.75 లక్షల మ్యాజిక్ డ్రైన్స్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టిన మ్యాజిక్ డ్రైన్స్ ప్రకాశం జిల్లాలో మొదటగా ఆరు గ్రామ పంచాయతీలకు మంజూరు కాగా గిద్దలూరు నియోజకవర్గంలో రాచర్ల మండలం, గౌతవరం గ్రామంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఉదయం గ్రామ ప్రజల కోలాహలం మధ్య ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి గ్రామ ప్రజలు, నాయకులు, అధికార యంత్రాంగం పూలమాల శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను, కంకర వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టస్తున్నారన్నారు. అందులో భాగంగానే నేడు గౌతవరం గ్రామంలో 2.8 కిలోమీటర్లు మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, అది ఓర్వలేని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమేనని, రైతుల వద్ద పొగాకు కొనుగోలు చేసిన ప్రభుత్వం కూడా కూటమి ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెండదాల్సిన పని లేదన్నారు. గత వైసీపీ పాలనలో రైతుల వెన్ను విరిచిన జగన్ రెడ్డి ఈరోజు రైతుల కోసం మొసలి కన్నీరు కార్చటం సిగ్గు చేటు అన్నారు. వైసీపీ పాలకుల అబద్దపు మాటలు నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని, కూటమి ప్రభుత్వం చేసే మంచిని ప్రజలంతా స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కటికే యోగానంద్, జిల్లా ఏపీడి ఎస్.భాస్కర్ రావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచ్ రామకోటయ్య, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు పాపిశెట్టి శ్రీనివాసులు, మండల, జనసేన, టీడీపీ నాయకులు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులను గౌరవించాలి: డి.ఎస్.పి




ఉలవపాడు, మేజర్ న్యూస్: ఈ నెల14 తేదీ కరేడు గ్రామంలో జరుగు బోడే రామచంద్ర యాదవ్ సమావేశానికి హైకోర్టు ఉత్తర్వుల మేరకు 100 మందికి మించకుండా ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సమావేశం నిర్వహించుకోవాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని కందుకూరు డిఎస్పి సిహెచ్ బాలసుబ్ర హ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి బయట గ్రామస్తులకు అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ హైకోర్టు ఉత్తర్వులు గౌరవించి సమావేశం నిర్వ హించుకోవాలన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించిన యెడల వారిపై కోర్టు దిక్కారణ కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

## నూతన కలెక్టర్ వినోద్ కుమార్‌కు ఎమ్మెల్యే కొండయ్య శుభాకాంక్షలు



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్‌కుమార్‌ను చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గంలో పలు అంశాలను కలెక్టర్ ద్రుష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే వాటిపై చర్చించారు. జిల్లాకు ఉత్తమ సేవలు అందించి మంచి కలెక్టర్‌గా పేరు పొందాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు ఉన్నారు.


సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నూతన కలెక్టర్ రాజాబాబుకు హర్ష ప్రీతం శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌గా పి. రాజాబాబు బాధ్యతలు స్వీకరించారు. శనివారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం అధికారులు, వివిధ వర్గాల ప్రజలు నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రకేసరి యూనివర్శిటిలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా. మండే హర్ష ప్రీతం దేవ్ కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఆంధ్ర యూనివర్శిటి క్యాంపస్ కళాశాలలో చదివిన కాలం నాటి రోజులను ఇరువురు గుర్తు చేసుకున్నారు. అనంతరం పలువురు పుష్ప గుచ్చాలు అందజేసి నూతన కలెక్టర్‌ను స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## భైరవకోన ప్రత్యేక పూజల్లో టిడిపినేత వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు టిడిపి ప్రముఖ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖదుర్గ భర్గులేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు(చైర్మన్)అధ్వర్యంలో దేవస్థానం అర్చకులు వెంగయ్య, ఇతర నాయకులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు విజయ వంతంగా నిర్వహించాలని వెంగయ్య నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ముప్పాళ్ల శ్యామ సుందరరాజు, ఏ.రామకృష్ణంరాజు, కామనబోయిన వెంకటస్వామి(సర్పంచ్), చంద్రశేఖర్, కోటగిరి ప్రసాద్, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరిశెట్టి, రత్నం విద్యాసంస్థల కరస్పాండెంట్ జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్ : మండలంలోని కంబాలపాడు, బెల్లంకొండ నగర్ ప్రాంతాల్లో జనసేన నాయకుడు, వీరిశెట్టి, రత్నం విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్, బెల్లంకొండ ఎఫ్ సి ఫార్మసీ కాలేజీ మేనేజ్‌మెంట్ సభ్యులు మద్దుల శ్రీనివాసులు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిశెట్టి కళాశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భారీ జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో అధ్యాపకులు, విద్యార్థులు ఆయన పుట్టినరోజును విశేషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి కోసం మద్దుల శ్రీనివాసులు చేసిన సేవలు ఎంతో ప్రేరణాత్మకమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన పుట్టిన రోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీనివాసులును పలువురు ప్రముఖులు, ప్రజలు, అభిమానులు ప్రత్యక్షంగా మరియు ఫోన్లలో శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన కలెక్టర్‌కు బిల్లా చెన్నయ్య శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశంజిల్లా కలెక్టర్‌గా పి.రాజాబాబు శనివారం నూతన బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం భవనంలోని కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అధికారులు, వివిధ వర్గాల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య నూతన కలెక్టర్‌ను కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాటికాపరులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్మశానంలో వృత్తిని నిర్వహించే కాటికాపరి వృత్తిని ప్రభుత్వం గుర్తించి కాటికాపరి వృత్తిదారులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలని ఎస్‌జికెయస్ రాష్ట్ర నాయకులు యండి ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. శనివారం గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరుల సంఘం ప్రకాశం జిల్లా సదస్సును నిర్వహించారు. ఎస్‌జికేఎస్ నాయకులు మెరుగు రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సును ఉద్దేశించి ఎస్‌జికేఎస్ రాష్ట్ర నాయకులు యండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మతోటి రఘురామ్, గిద్దలూరు సిఐటియు, కేవీపీఎస్ నాయకులు ఆవులయ్య, పరదేశి రాజశేఖర్‌లు మాట్లాడుతూ సాంప్రదాయం పేరుతో వారసత్వంగా అంటగట్టబడిన స్మశాన వృత్తిని బాధ్యతగా భుజస్కం దాలపై వేసుకుని, కడుపు నింపకపోయినా అర్ధాకలితోనే బతుకు కొనసాగిస్తూ వస్తున్నామని అయినా ఇప్పటికీ ఈ వృత్తిని ప్రభుత్వం ఒక వృత్తిగా కూడా గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై చర్చించి పరిష్కరించకపోతే గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దాకా మరింత పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ మండలాల నుండి హాజరైన ప్రతినిధులు పెద్దన్న, సురేష్, విజయభాస్కర్, సుధాకర్, డేవిడ్ రాజ్, సామెల్, ప్రదీప్, ఆనంద్ కుమార్, కేశాలు, ఎలీషా రాజు, సతీష్ కుమార్, ఏసేపు, విక్టర్, మనోహర్‌తోపాటు మరో వందమంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



పంగులూరు, మేజర్ న్యూస్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ వినోద్ కుమార్‌ను జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కలసి అభినం దనలు తెలిపారు. సెప్టెంబర్ 17న జరిగే విశ్వకర్మ జయంతి మహోత్సవాలు పాల్గొనవలసిందిగా సంఘ నాయకులు కలెక్టర్ వినోద్‌కుమార్‌ను ఆహ్వాని ంచారు. విశ్వకర్మ జయంతి ఆహ్వాన పత్రికను సంఘ నాయకులు కలెక్టర్ కు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ అధికారి కంగా జరిగే విశ్వకర్మజయంతి యజ్ఞమహోత్సవంలో పాల్గొంటానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, సంఘ సీనియర్ నాయకులు రవిచంద్రచారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నమూరి శ్రీని వాసరావు, జిల్లా సీనియర్ నాయకులు మూగంటి అనిల్ బాబు, అద్దంకి నియో జకవర్గ యువజనసంఘం నాయకులు కోళ్లపూడి సురేష్‌బాబు, తక్కెళ్ళ పాడు బ్రహ్మానందం, నూతలపాటి శ్రీనివాస్, బ్రహ్మం, సాంబశివరావు పాల్గొన్నారు.



## రైతులకు ఎరువులు సరఫరాపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: యూరియా సరఫరాపై వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఉన్న మార్క్ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గొడౌన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇంతవరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్‌లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా తదితర వివరాలను వ్యవసాయ అధికారుల ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అవేజ్ గొడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు. సీఎంఏఐడి యాప్ ద్వారా రైతులకు యూరియాను అందజేయాలని, రైతులు యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలుకు సంబంధించి రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు చూచించారు. ఎరువుల కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.


## పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ చికిత్సలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పశువులకు గర్భకోస వ్యాధి నిర్ధారణ చికిత్సలు చేయడం జరిగిందని ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ పౌండేషన్ ఉపాధ్యక్షుడు నాదెండ్ల చంద్రశేఖర రావు అన్నారు. శనివారం రాజుపాలెం గ్రామంలో పశు వర్ధక శాఖ ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్ ఒంగోలు వారి పశు ఆరోగ్య శిబిరం, రైతు అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర రావు మాట్లాడుతూ 25 పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ, చికిత్సలు. 42 పశువులకు సాధారణ వైద్య సేవలు. 800 గొర్రెలకు బలవర్ధక మందులు. 125 లేక దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఉప్పుటూరి కోటేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు ఒంగోలు, కొత్తపట్నం పశువైద్య సిబ్బంది. ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్ ప్రతినిధులు మండవ రంగారావు, మండవ శ్రీనివాసరావు, ధూళిపాల వీరనారాయణ, గుండవరపు కోటేశ్వరరావు, ఓడిపాటి కోటేశ్వరరావు, వివిధ ఫార్మా కంపెనీ ప్రతినిధులు పాల్గొని ఉచిత మందులు పంపిణి చేశారు.

## సేవా పక్షోత్సవాల కార్యచరణపై చర్చ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని బిజెపి కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు జరపనున్న సేవా పక్షోత్సవాల కార్యచరణపై మండల బిజెపి నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నగంజాం మండల సేవా పక్వాడ్ ఇంచార్జ్ అడపాల రామరాజు పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు ఉలిచి రాజేష్ కుమార్, సీనియర్ నాయకులు ఉలిచి యేసుబాబు, మెట్టు సుబ్బారావు, అనుమాల శెట్టి శ్రీనివాసరావు, కోలా సుబ్బారావు, మోటమర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# టిడిపి నాయకులను సత్కరించిన ముప్పాళ్ల శ్యామసుందరరాజు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి కార్యాలయంలో శనివారం మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల టిడిపి మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డిలను ప్రముఖ టిడిపి నాయకులు, భైరవకోన దేవస్థానం నిర్వాహకులు(చైర్మన్) ముప్పాళ్ల శ్యామసుందర రాజు ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో టిడిపి అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య



అదేవిధంగా మండల టిడిపి అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన బొబ్బూరి రమేష్, సొసైటీ అధ్యక్షుడు, యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డిలను ముప్పాళ్ల అభినందించి మండలంలో టిడిపిని మరింత అభివృద్ధి చేయడానికి సమిష్టిగా సమన్వయంగా కలిసి పనిచేసి మండలంలో టిడిపిని తిరుగులేనిశక్తిగా తయారుచేయ డానికి ప్రతిఒక్కరు కంకణం కట్టుకుని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సన్మానగ్రహీతలు బొబ్బూరిరమేష్, డాక్టర్ బి.వెంగయ్య, చెరుకుపల్లె వెం కటరెడ్డి, ముప్పాళ్ల శ్యామసుందరరాజు, ఏ.రామకృష్ణంరాజు, కె.వెంకట స్వామి(సర్పంచ్) శేఖర్, కె.ప్రసాద్, మహబూబ్ బాషా, ఐ.శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహస్వామి పాలకమండలి సమావేశం

అద్దంకి మేజర్ న్యూస్. సింగరకొండ పైనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి తొలి సమావేశం శనివారం జరిగింది. పాలకమండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలను తీర్మానించారు. తొలుత నక్షత్ర వనం పై చర్చించారు. డ్రిప్ ద్వారా నీట సరఫరా, మొక్కల సంరక్షణకు ట్రీగార్డులు ఏర్పాటు అనంతరం నక్షత్ర వనంలో మొక్కలు నాటతామన్నారు. అసంపూర్తిగా ఉన్న అన్నదాన భవనం నిర్మాణ దాత ద్వారా ఎప్పటికీ పూర్తి చేస్తారో లిఖితపూర్వక పత్రం తీసుకుంటామన్నారు. భక్తులకు అన్నదాన ఏర్పాట్ల విషయమై ఉన్నతాధికారుల నుంచి అనుమతులు పొందుటకు తీర్మానించడమైనది. దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాటు తదితర విషయాలపై ఈ సమావేశంలో చర్చించి ఆమోదించారు. సమావేశంలో ఆలయ ఈవో మద్దినేని శ్రీనివాసరావు, సభ్యులు ఉన్నారు.



## కమలాకర్‌రావును పరామర్శించిన ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: చంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పీక సువార్త(75) అనారోగ్య కారణాలతో గత రెండు రోజుల క్రితం మృతి చెందగా శనివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సర్పంచ్ సువార్త కుమారుడు కమలాకర్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఆయనతో పా టు టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,గ్రామ సర్ప ంచ్ కూచిపూడి రత్నకుమారి, తేజ ప్రసాద్ తదితరులున్నారు.

# అథ్లెటిక్స్‌లో శ్రీ భార్గవి హైస్కూల్ విద్యార్థుల హవా

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్సుఫెడరేషన్ ఆధ్వర్యంలో యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన వివిధ పోటీలలో శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ తెలిపారు.



మండల స్థాయి అండర్ 17 చెస్ పోటీలలో శ్రీ భార్గవి హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎట్రా అమూల్య ప్రథమ స్థానం ను కైవసం చేసుకున్నారు. అండర్ 14 చెస్ పోటీలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎట్రా దేవిశ్రీ ప్రథమ స్థానాన్ని గెలుపొందారు. అదేవిధంగా అండర్ 17 బాలికల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో వై అమూల్య ద్వితీయ స్థానాన్ని చెస్ బాలుర విభాగం అండర్ 17 లో పిట్ట అజయ్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానాన్ని పొందారు. అండర్ 17 బాలుర విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చెందిన తుమ్మ పవన్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానాన్ని 100 మీటర్ల పరుగు పందెంలో తుమ్మ పవన్ కుమార్ రెడ్డి ద్వితీయ స్థానాన్ని 400 మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చెందిన దొంతిబోయిన వెంకటేష్ రెడ్డి తృతీయ స్థానాన్ని గెలుపొందారు. అదేవిధంగా దొంతిబోయిన వెంకటేశ్వర్ రెడ్డి అండర్ 17 లాంగ్ జంప్ లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ 14 బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో కే జస్వంత్ ప్రథమ స్థానాన్ని 200 మీటర్ల పరుగు పందెంలో కే జస్వంత్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు అదేవిధంగా కె.జస్వంత్ రెడ్డి షార్ట్ పట్టు మరియు లాంగ్ జంపులందు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. షటిల్ అండర్ 14 బాలికల భాగంలో సయ్యద్ మెహ్రూనిసా ద్వితీయ స్థానాన్ని బాలుర విభాగంలో 9వ తరగతికి చెందిన రాజోలు ఈశ్వర్ అఖిల్ ద్వితీయ స్థానాన్ని సాధించారు అదేవిధంగా బాలుర విభాగం అండర్ 17 నందు షటిల్ నందు సైఫ్ ఉద్దీన్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ ప్రతిభవంతులుగా తీర్చిన పాఠశాల పీఈటి శివారెడ్డిని మరియు బహుమతులను గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పివి సురేష్ ప్రిన్సిపాల్ పి లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దివ్య రిజ్వానా సత్యవాణి సునీత చక్రవర్తి వేణు సాహితీ శివప్రసాద్ నవీన్ కుమార్ పలువురు ప్రత్యేకంగా అభినందించారు. వివిధ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేశారు.



## మాదాల కోటయ్య, మాదాల నరసయ్యలకు నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు గుళ్ళ వాగు దగ్గర అమరవీరులు మాదాల కోటయ్య మాదాల నరసయ్యల 75వ వర్ధంతి సందర్భంగా శనివారం వారి స్థూపాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ కార్పొరేట్ దోపిడీకి, భూ కేంద్రీకరణకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అమరవీరులు మాదాల కోటయ్య మాదాల నరసయ్యల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావడమే వారికి ఘనమైన నివాళులర్పించడమని అన్నారు. ముందుగా స్థూపాలకు షేక్ మాబు కరిచేటి హనుమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు నెరుసుల వెంకటేశ్వర్లు, మైనంపాడు శాఖ కార్యదర్శి అద్దంకి భగత్ సింగ్, నాయకులు గుండవరపు వెంకట సుబ్బారావు, షేక్ కమాల్, తన్నీరు సుబ్బారావు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో 809 కేసులు పరిష్కారం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 809 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.రూపశ్రీ తెలిపారు. ఈసందర్భంగా క్రిమినల్ కేసులు 46, సివిల్ కేసులు 3, భరణం కేసులు 4, ఎస్‌టిసి 756 కేసులను ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని రాజీ మార్గమే రాజ మార్గం అని లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి జడ్జి బి.రూపశ్రీ అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితునికి ఆసరా హెల్పింగ్ హాండ్ చేయూత

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో యుద్దనపూడి మండలం గన్నవరం గ్రామంలో నివసిస్తున్న మద్దుమాల పోలేశ్వరరావుకు గత పది సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో ఒక కన్ను పూర్తిగా పోయింది. అదే ప్రమాదానికి గురి అయిన కారణంగా కాళ్లు చేతులు ఇప్పటికీ పని చేయక మంచానికే పరిమితమయ్యాడు. దీనికి తోడు కుమారుడు పదో తరగతి చదువుతూ అకాల మరణంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ పరిస్థితుల్లో కుటుంబ భారం అంతా భార్య మీద ఆధారపడింది. ఈ విషయాన్ని గమనించిన మార్టూరు హెల్పింగ్ హాండ్స్ వారి వద్దకు వెళ్లి పరామర్శించి హెల్పింగ్ హాండ్స్ తరపున రూ.7వేలు ఆర్థిక సహాయం, 25 కిలోల



బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు యుద్దనపూడి మండలాధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి సమక్షంలో సదరు బాధితునికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పఠాన్ ఖదర్ వలి కమిటీ అధ్యక్షులు, కేబుల్ బాషా, ప్రధాన కార్యదర్శి పుట్టా అయ్యప్ప స్వామి, షేక్ హబీబా బొల్లాపల్లి పాల్, బొల్లాపల్లి బెన్ని బాబు ప్రెస్ రిపోర్టర్, స్థానికులు ఎం.సునీల్, మాస్టర్ పఠాన్ వలి బాబు, యుద్దనపూడి కరీం పాల్గొన్నారు.

## టిడిపిలోనే దళితులకు సముచిత స్థానం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో నే దళితులకు సముచిత స్థానం కల్పించేందుకు తమరు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ను డాక్టర్ షాలెం రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో ఆయన ద్వారా దళితులకు లభిస్తున్న గౌరవం, పార్టీలో పదవుల నియామకాల గురించి గుర్తు చేశారు. ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గానికి పార్టీలో తగిన,గౌరవం లభించే విధంగా వర్ల రామయ్య చేస్తున్న కృషిని వివరించి అభినందించినట్లు డాక్టర్ షాలెం రాజు తెలియజేశారు. వర్ల రామయ్య ను డాక్టర్ షాలెం రాజుతో పాటు పలువురు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# బుక్కాపురంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ



పొమూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం శనివారం మండలంలోని బుక్కాపురం పంచాయతీ కేంద్రంలో జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, ముడిమేలపు ఆనందరెడ్డి, గాయకవాడ సుభాషిణి, పందిటి వెంకట లక్ష్మి, సూరిపోగు మాల్యాద్రి, మొరబోయిన రాధాకృష్ణ, మట్టే అంకబాబు, పిన్నెబోయిన శ్రీరాములు, కాకు గంగయ్య, గోను శ్రీను, మొరబోయిన పందు, కుర్ర నాగరాజు, భైరబోయిన చెంగళరావు, చింతం సుధాకర్, చింతం బాలనాగయ్య, పిన్నేబోయిన నరసింహులు, చింతం రవి, చింతం నరసింహులు, చింతం మోహనరావు, చింతం వెంకటేశ్వర్లు, కంచర్ల గురవయ్య, పిన్నేబోయిన ఓబయ్య, మొరబోయిన శ్రీనివాసులు, భైరబోయిన కృష్ణయ్య, పందిటి గురవయ్య, చింతం మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆటల పోటీలు

కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14,అండర్-17,అదలెటిక్స్ మండలస్థాయి బాల బాలికలకు ఖో ఖో ,కబడి,వాలీబాల్ విభాగంలో ఆటల పోటీలు నిర్వహించారు. వీరిలో ప్రతిభకనబరిచిన వారిని మండల స్థాయి జట్టుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి విజయశ్రీ,ప్రధానోపాధ్యాయులు సుగుణ మణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి

వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెడతాం

ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ

శుభాకాంక్షలు తెలిపిన జెసి, అధికారులు




# 24 గంటలు అందుబాటులో ఉంటా..

**ప్రకాశం జిల్లా 39వ కలెక్టర్‌గా పి.రాజాబాబు బాధ్యతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రతి నిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా సమగ్రముగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ప్రకాశం జిల్లా 39వ కలెక్టరుగా శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్‌కు వచ్చిన కలెక్టరుకు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రకాశం భవనముకు తోడుకొని రాగా వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య జిల్లా కలెక్టరుగా రాజాబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పొలిటికల్ గవర్నెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టుతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై తాను దృష్టి సారిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పలువురు జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే దామచర్లను కలసిన కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బ్రహ్మం చౌదరి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి శనివారం ఒంగోలు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధన్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఒంగోలులోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో కార్పొరేషన్ ద్వారా చేయబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాటూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# అమరావతిపై జగన్ దొంగనాటకాలు



**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా రాజధాని అమరావతిపై మరోసారి జగన్‌రెడ్డి కపట ప్రేమ వల్లబోస్తున్నారని గత గత ఐదేళ్లు లో అమరావతిని వైసిపి నాశనం చేసిందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రాజధాని అమరావతిపై వైసిపి సకల సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడడం మరోసారి రాజధాని రైతులను మోసం చేయడమేనని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారం ఉన్న ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి మూడు ముక్కలు ఆడినందుకే ప్రజలు తిరస్కారించి సంచలన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇప్పుడు మరోసారి గుంటూరు విజయవాడ మధ్య రాజధాని నిర్మిస్తామని అమరావతి ఒకటే రాజధాని అని సజ్జల కల్లబొల్లి మాటలు చెప్పడం చూస్తే మరోసారి ప్రజలను దగా చేయడమేనని అన్నారు. ఆనాడు రాజధాని రైతులపై, మహిళలపై లాఠీచార్జీలు చేసి దాడులు చేసి కేసులు పెట్టిన విషయం ఇంకా మర్చిపోలేదని అన్నారు. ఆ గాయాలు రైతులు కు ఇంకా మానలేదు. రాజధానిపై మరోసారి ప్రేమ వల్లకపోవడం జగన్ గోడ మీద పిల్లి వాటంగా ఉందని ఆమె విమర్శించారు. రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కు నెట్టివేసి రాజధానిని నాశనం చేసి రాజధానిని స్మశానంగా మార్చి రైతన్నలను నట్టేటా ముంచిన వైసీపీకి రాజధాని గురించి మాట్లాడే అర్హత లేదని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డిలో రాజధానిపై మార్పు వస్తే అసెంబ్లీకి వచ్చి మూడు ముక్కలు ఆడి రాష్ట్ర ప్రజలను దగా చేసామని ప్రజలకు క్షమాపణ చెప్పి అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించాలని డాక్టర్ లక్ష్మి డిమాండ్ చేశారు. అలా కాకుండా మరోసారి రైతుల లో అభద్రత కలిగించే విధంగా ప్రజలను నమ్మించే విధంగా సకల సజ్జల మాటలు ప్రజలు విశ్వసించరని ఆమె దుయ్యబట్టారు. 15 నెలల కూటమిపాలనలో రాబోయే మూడేళ్లలో అద్భుతమైన నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతారని అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు చూస్తే అర్థమవుతుందన్నారు. అధికారం కోసం మరోసారి ప్రజలను మోసం చేసే విధంగా ఊసరవెల్లిలా రంగులు మార్చే తత్వం వైసిపిని ప్రజలు విశ్వసించరు మరోసారి వైసీపీని నమ్మి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, 6000 కోట్లతో అభివృద్ధి అమరావతిలో పరుగులు తీస్తుందని పోలవరం తిరిగి పనులు ప్రారంభమయ్యాయని ఆంధ్ర రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆమె కోరారు.





# ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేస్తా

**బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వెల్లడి**

**వేదమంత్రోచ్ఛరణలతో స్వాగతం పలికిన జిల్లా అధికారులు**

సూర్యప్రతినిధి, బాపట్ల

రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని, అంతకు ముందు అనంతపురం జిల్లాలో 18 నెలల పాటు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యాన్ని చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ హాల్స్, రెవెన్యూ శాఖ పరిధిలో పలు విభాగాలు, సిపిఓ, ఎన్ఐసి, ల్యాండ్ అండ్ రికార్డ్స్, ఆర్‌డిఓ కార్యాలయాలు, కలెక్టరేట్ ఆవరణలోని పరిసరాలు పరిశీలించారు. నూతన కలెక్టర్‌కు జిల్లా రెవెన్యూ అధికారి, ఇన్‌ఛార్జి జెసి గంగాధర్‌గౌడ్, ఏఓ మల్లిఖార్జునరావు, వేదపండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి అనంతరం వివిధ శాఖల జిల్లా





అధికారులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





# ముస్లింల పక్షపాతి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

**ముస్లీం ఖబరస్థాన్‌కి మూడు ఎకరాల స్థల కేటాయింపుపై హర్షం**

**ఎమ్మెల్యే దామచర్లను సన్మానించిన ముస్లీం నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ముస్లింల సంక్షేమ పట్ల ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, ఒంగోలు నగర పరిధిలోని కేశవరాజు కుంటలో ముస్లిం ఖబరస్థాన్ (స్మశాన వాటిక) మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించి తన దొడ్డ మనసును చాటుకున్నారని తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. ఒంగోలు నగర టిడిపి మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం ఖబరస్తాన్ కొరకు మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించడం పట్ల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావును తెదేపా ముస్లిం నాయకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నేతృత్వంలో ముస్లింలకు 2014-19 కాలం ఒక స్వర్ణ యుగంగా వారు ముస్లిం నాయకులు అభివర్ణించారు. 2024లో మరోమారు ఎమ్మెల్యేగా గెలుపొందిన దామచర్ల జనార్ధన్ ముస్లింలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఒంగోలు నగర ముస్లిం ప్రజలకు



కలగా మిగిలిన రెండవ స్మశాన వాటిక సమస్యను చిత్తశుద్ధితో ముస్లిం నివాస ప్రాంతాలకు అతి దగ్గరగా వివాదరహితమైన భూమిని మూడు ఎకరాలు కేటాయించి ముస్లింల పట్ల వారికి గల ఆపేక్షను ఎమ్మెల్యే జనార్ధన్ రావు మరోమారు రుజువు చేసుకున్నారని ముస్లిం నాయకులు పేర్కొన్నారు. ముస్లిం సమాజం అంతా తెలుగుదేశం పార్టీకి, దామచర్ల జనార్ధన్‌రావుకి ఎల్లవేళలా అండగా నిలవాలని టిడిపి ముస్లిం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా ముస్లిం నాయకులు షేక్ కఫిల్ భాష, పఠాన్ హనీఫ్ ఖాన్, షేక్ అజీమున్నీసా, షేక్ శిలార్, షేక్ మున్నా, సయ్యద్ కరిముల్లా, షేక్ అల్లాబక్షు (బక్షి), పఠాన్ మహమ్మద్ ఖాన్ (దుంప), పఠాన్ నాయబ్, షేక్ ఆరిఫా, షేక్ ఖాసిం, షేక్. సుల్తాన్, షేక్ మహబూబ్ బాషా, షేక్ షబ్బీర్, షేక్.యాకుబ్ ఆలి, పఠాన్ అహమ్మద్ బాషా, అబ్దుల్లా, షేక్.సాదిక్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# 'సులభ్ కాంప్లెక్స్'నిర్మాణం కోసం ఎదురుచూపులు

- రాష్ట్ర మంత్రి సమక్షంలో ప్రకటించినా చర్యలు నిల్
- దుర్గంధభరితంగా పంచాయతీ, రెవెన్యూ స్థలం
- మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పలువురు వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండు ఎదురుగా విలువైన పంచాయతీ రెవెన్యూ స్థలంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంభందించి గత సంవత్సరం జరిగిన ఉపాధిహామీ గ్రామసభలో స్వయంగా రాష్ట్రమంత్రి బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారీయా, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్థులు కోరగా వెంటనే సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించినా నేటివరకు కేవలం స్థలంలో ఉన్న పురాతనగదిని తొలగించి స్థలాన్ని శుభ్రం చేశారు కాని సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అదేవిధంగా స్థలం వ్యర్థపదార్థాలకు నిలయం కావడం గమనార్హం. మండల కేంద్రానికి ప్రతిరోజూ పలుగ్రామాల నుండి వివిధ పనులమీద వస్తుంటారని అంతేకాకుండా బస్టాండుకు ప్రయాణికులు బస్సులకోసం వేచిఉంటారని మరుగుదొడ్లు సౌకర్యం లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని వెంటనే సులభ్ కాంప్లెక్స్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా ఖాళీచేసిన స్థలంలో చెత్తాచెదారం మూత్రమలవిసర్జనకు నిలయంగా ఉండటం పందులు కుక్కలు స్థలంలో తిరగడంతో దుర్వాసనతో ప్రజలకు ప్రయాణికులకు పరిసరాలలో నివసిస్తున్నవారు తీవ్రఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం అదేవిధంగా రాష్ట్ర మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చినా ఇవేమీ మాకుపట్టవంటూ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులు పరిష్కరిస్తారని పలువురు ఆశిస్తున్నారు.

## మొక్కలతోనే సమాజ మనుగడ



దర్శి, మేజర్‌న్యూస్: మొక్కలపైనే సమాజం మనుగడ ఆధారపడి ఉందని మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని న్యాయమూర్తులు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా, దరిశిలోని కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి యస్.శివశంకర్ రెడ్డి మరియూ దరిశి ఇంచార్జ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జె.సీత ఆధ్వర్యంలో న్యాయవాదులు, కక్షిదారులు అందరూ కలిసి 50 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి యస్.శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలను మనం పెంచితే, అవి యావత్ మానవాళిని చిరకాలం రక్షిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్, కార్యదర్శి ఎన్.సుబ్బారెడ్డి, సంఘ సేవకులు జీవి రత్నం, పారాలీగల్ వాలంటీర్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాసరెడ్డి,న్యాయవాదులు, కక్షిదారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## దుడ్డు ప్రేమ్ చందు కాలేజీ ఫీజుకి ఆర్థిక విరాళం

మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎఫర్ట్ ఆఫీస్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రోటరీ మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు సౌజన్యంతో చిమ్మిరిబండ గ్రామానికి చెందిన దుడ్డు ప్రేమ్ చంద్ తండ్రి కిషోర్కి కాలేజీ ఫీజు నిమిత్తం రూ.20వేలు చెక్కును అందించడం జరిగింది. వీరి పేదరికాన్ని గుర్తించి గత నాలుగు సంవత్సరాల నుంచి వీరికి తాళ్లూరి సాంబశివరావు కాలేజీ ఫీజు చెల్లించడం జరుగుచున్నది. తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ఇదేవిధంగా తన చదువు పూర్తయ్యేంతవరకు ఆ విద్యార్థి కాలేజీ ఫీజును చెల్లించటానికి మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, చెన్నుపాటి బసవయ్య, కొత్రపాటి కాజారావు, చింతల సుబ్బారావు, మురకొండ ఈశ్వర్ ప్రసాద్, వంకాయలపాటి శేషుబాబు పాల్గొన్నారు.

## విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యుత్ రంగంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని అదేవిధంగా విద్యుత్ సంస్థలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ జెఏసి నాయకులు సిహెచ్.హరికృష్ణ, కె.రవి, విద్యుత్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం సిఎస్ పురం విద్యుత్ ఉపకేంద్రంవద్ద విద్యుత్ కార్మికుల సమస్యలపై రాష్ట్రజెఏసి ఇచ్చిన సమ్మెనోటీసుకు విద్యుత్ సిబ్బందికి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడు తూ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయా లని ఎనర్జీ అసిస్టెంట్లను రెగ్యులర్ చేసి సమాన వేతనాలు చెల్లించాలని పెండింగ్ డీఎల్ చెల్లించి అపరిమిత ఆరోగ్య కార్డు అందించాలని అదే విధంగా ఖాళీపోస్టులను భర్తీచేయాలని తదితర డిమాండ్లకు సంభందించి ఈనెల 15వతేది సోమవారం నుండి ఆందోళన కార్యక్రమం ప్రారంభించి 15,16తేదీల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన,17,18తేదీల్లో భోజనవిరామ సమయంలో ధర్నా, 19, 20తేదీల్లో జిల్లాకేంద్రంలో రిలేనిరాహార దీక్షలు చేపట్టి 22వతేది సోమవారం ఒంగోలులో శాంతియుత ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని విద్యుత్ కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, అనిల్ కుమార్, పి.మల్లయ్య, జి.కృష్ణ కుమార్, జి.రమేష్, నాగభూషణం, అరుణ్ కుమార్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## నూతన శాస్త్రీయ సాంకేతిక మార్పులపై అవగాహన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగంలో వచ్చే నూతన శాస్త్రీయ సాంకేతిక మార్పులు' ఆత్మ' అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ద్వారా మాత్రమే అందుతుందని మండల వ్యవసాయ అధికారి చుక్క విజయరాజు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పల్లపట్ల, ముత్తుపల్లి, గ్రామ రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడు తూ సంప్రదాయ యూరియా గుళికలు రూపంలో ఉంటే నానో యూరియా ద్రవ రూపంలో అతి చిన్న రేణువులుగా ఉంటుందన్నారు. మామూలు యూరియా చల్లేటప్పుడు ఆవిరి రూపంలో నష్టం జరుగుతుందని నానో యూరియా 80 శాతం మొక్కకు అందడం వలన దిగుబడి పెరుగు తుందన్నారు. ఒక బస్తా యూరియా 500 మిల్లి నానో యూరియాకు సమాన మన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచే విధానాలు పశువుల వ్యాధులు నివారణ ఉపాయాలు గురించి రైతుల కు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విఏఏ శ్రీనివాస్ రావ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధికి బీసీలు కృషి చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: తోటి వారి అభివృద్ధికి కృషి చేస్తూ సమాజాభివృద్ధికి బీసీలు కృషి చేయాలని వెంకట్రావు అన్నారు. ఈసీఆర్ హ్యాపీ హెూమ్స్‌లోని మందపల్లి సుబ్బారావు ఇంటివద్ద దర్శి డివిజన్ బీసీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ అధ్యక్షత వహించగా కార్యక్రమం నిర్వహకు లుగా కేవీజీ కీర్తి ,టీ రాజశేఖర్ , పి నజీర్లు ,జి ప్రసాద్ ,పి రంగా రావు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు షేక్ కబీర్, ఎస్.బి.ఐ ఎన్నిక చేసిన వరకాల వెంకటేశ్వర్లుని షేక్ భాషా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ ని ఘనంగా సన్మానించారు. వెంకటరావు మాట్లా డుతూ సన్మాన గ్రహీతలు ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని సేవలు చేశారని, వీరందరూ సమాజా నికి విలువైన వారని కొనియాడారు బిసి ఉద్యో గులు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఎవ రికి ఏ కష్టం వచ్చినా బీసీ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని, ఆత్మాభినం చాలా గొప్పదని సమాజంలో మన కంటూ గొప్ప ప్రస్థానం ఉన్నదని మహనీయుల ఆశయా లను ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మనం దరిపై ఉన్నదని కలసి కట్టుగా అడుగులు వేద్దామని ప్రతి ఒక్కరికీ అండగా వుందని తెలియజేసిరి ఈ నెల 22వ తేదీన ఉద్యోగుల సమావేశం ఉన్నదని ఈ సమావేశానికి అన్ని విభాగాల్లోని ఉద్యోగులు తరలి రావాలని తెలి యజేశారు. కార్యక్రమంలో నక్కా కోటేశ్వర రావు, జి.వేణు, ఎం.శ్రీను, పి.ఖాసిం, బాల సుబ్రమణ్యం, బి.శ్రీను, యూ సురేష్,అంజయ్య, సుధాకర్, ఎం.సుబ్బారావు, పీరు సాహెబ్, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు శనివారం వేమూరు నియోజకవర్గం లోని చుండూరు మండలం, వేమూరు మండలం లోని రెండు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చుండూరు మండలం,మున్నంగివారి పాలెం గ్రామం సర్పంచ్ అమ్మిశెట్టి శ్రీరామ మూర్తి అల్లుడు లక్కింశెట్టి వెంకటప్పయ్య(37)అనారోగ్య సమస్యల కారణంగా ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని,తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## లోక్ అదాలతో 301కేసులు రాజీ

దర్శి, మేజర్‌న్యూస్: చిన్న చిన్న విషయాలకు గొడవలు పడద్దని గొడవలతో తమ జీవితాలతో పాటు కుటుంబాలను నాశనం చేసుకోవద్దని దర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శివ శంకర్ రెడ్డి కోరారు. కోర్టు భవనాల సముదాయంలో శనివారం జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో పార్టిషన్ సంబంధించిన రెండు ప్రో నోట్ 1, సీసీ కేసులకు సంబంధించి 59 సిసిఎన్ఐ యాక్ట్ ఒకటి సిసి ఎక్సైజ్ 20 ఎస్‌టిసి 220 ఓఎస్ ఒకటి జాతీయ లోక్ ఆదాలత్ పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శివ శంకర్ రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి సీత బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, అడ్వకేట్లు సురేషు, న్యాయవాదులు కక్షి దారులు పాల్గొన్నారు.

## ఇండోసోల్ కోసం గ్రామం ఖాళీ చేయం




ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఇండోసోల్ పరిశ్రమ కోసం మండలంలోని కరేడు పంచాయతీలోని ఉప్పరపాలెం గ్రామాన్ని ఖాళీ చేయమని బ్యానర్ రూపంలో గ్రామస్తులు శనివారం తెలిపారు. ఇండో సోల్ పరిశ్రమ కోసం పచ్చటి పొలాలను గ్రామాన్ని ఖాళీ చేయమని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. అభివృద్ధికి వ్యతిరేకం కాదని బీడు భూముల్లో నిర్మించాలని గ్రామస్తులు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చావలి,వేమూరు రోడ్డుకు మోక్షం లేదా?





వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు..చావలి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి మోక్షం కల్పించాలని పలు గ్రామాల వాసులు వేడుకుంటున్నారు.ఈ రోడ్డు మార్గం పై భట్టిప్రోలు,అమృతలూరు, చుండూరు, మండలాల నుండి వేమూరుకు పలు పనులపై నిత్యం పాదచారులు,వాహన శోధకులు వస్తూ, పోతూ ఉంటారు.2014.. 19 మధ్యకాలంలో మెటల్ రోడ్డును బీటీ రోడ్డుగా రూపొందించారు. అప్పటి నుండి గత సంవత్సరం వరకు ఈ రోడ్డు పై ఎటువంటి మరమ్మతులు చేపట్టలేదు.గత ఏడాది గుంటలు మయమైన ఈ రోడ్డును జెసిబి లతో చదును చేయించి అధికారులు చేతులు దులుపుకున్నారు.రోడ్డును తారు రోడ్డుగా మార్చటం మర్చిపోయారు.అప్పటినుండి వాహన చోధకులు ప్రయాణికులు ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది.తేలిక పాటి వర్షం పడిన,రోడ్డు తటాకాలను తలపిస్తున్నాయి.ఈ రోడ్డుపై ప్రయాణం ఎంతో ప్రమాదకరంగా తయారయింది.ఈ రోడ్డుకు దగ్గరలో ఉన్న గ్రామాలన్నీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలే,బలిజేపల్లి,చావలి పెరవలి, పెరలి పాలెం తదితర గ్రామ రైతులు రానున్న ఖరీఫ్ సీజన్లో పండిన పంటలను వేమురు రైస్ మిల్లులకు నాటుబండ్లపై గాని టైరు బండ్లపై గాని ఈ రోడ్డులోనే రావాల్సి ఉంది. వేమూరు లోని ప్రభుత్వ వైద్యశాలకు ఈ మార్గంలో రావాలన్నా రోగులు పలు ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తున్నది.ఈ రోడ్డుపై ఆర్టీసీ బస్సులు తిరగటం లేదు.ఆటోల డ్రైవర్లు ఈ రోడ్డు దుస్థితిని బట్టి వారి ఇష్టం వచ్చినట్లు రేటు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి ఈ ప్రాంత వాసులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



## మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుదాం

**- మాజీ వైస్ చైర్మన్ శ్రీను**

దర్శి, మేజర్‌న్యూస్: మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకుందాం అని దరిశి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కర్ణ శ్రీనన్నారు. చంద్రన్న పచ్చదనం కార్యక్రమం, దర్శి టౌన్ సందు వారిపాలెంలో, కర్నా శ్రీను, అధ్యకతన గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ ఆదేశాలతో, గురువు అచ్చెన్నాయుడు ఆశీస్సులుతో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ వాతావరణంలో సమతుల్యతగా ఉండాలి అంటే అందరూ మొక్కలు పెంచాలి అని, ఎండలు లేకుండా వాతావరణం బాగా ఉండాలి అన్న మొక్కలు పెంచాలి అని అన్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సరఫరా లేక ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. అందుకే చెట్లు పెంచడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవకమిటీ బుజ్జికి సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బెంగుళూరు నగరంలోని మడివాలా ప్రాంతంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహంవద్ద శనివారం బెంగుళూరు నగర మేయర్ మంజునాధరెడ్డితో మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ బుజ్జి(సర్పంచ్) పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పలువురికి వడ్డించారు. అనంతరం ఉత్సవకమిటీ ప్రతినిధులు మేయర్ మంజునాధరెడ్డి సమక్షంలో బుజ్జిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడివాల నాయకులు మునిరాజ్, ఓయు రమేష్, స్థానికులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం ఎస్సీ కాలనీలో స్కూల్ కమిటీ చైర్మన్ గోన యిర్మియా తమ్ముడి కుమార్తె ఆహనా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని మండల క్లస్టర్ ఇంచార్జ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్రంరెడ్డి తిరుపతయ్య, తాతపూడి బుజ్జి, గాయం సుబ్బయ్య, బెంజి, కత్తి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విషం తాగి ఆత్మహత్య



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోతలపాడు గ్రామంలో రైతు అప్పుల బాధతో విషం తాగి రాచకొండ కాశయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మిర్చి, బర్లీ పొగాకు సాగు చేయటం వలన అప్పులు ఎక్కువై ఆత్మహత్య చేసుకొని మరణించారు. ఎస్ఐ బి.బ్రహ్మనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ సమస్యలపై ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు యూటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. తదనంతరం రణభేరి పోస్టర్ ను ఆస్కరించారు.రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆర్థిక, విద్యా రంగ సమస్యల సాధనకు ఈనెల 15 నుంచి 19 వరకు బైక్ జాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుదని, అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించని ఎడల యూటీఫ్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న విజయవాడలో రణభేరి కార్యక్రమం నిర్వహించడము జరుగుతుందన్నారు. గిద్దలూరు యూటిఎఫ్ ఆఫీసులో శనివారం జరిగిన రణభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి యం.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సమస్యలపై పోరాటం నిర్వహించబోతున్నామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటిన ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ప్రధాన కార్యదర్శి ఈ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డి.ఏలు, అరియర్స్, పియార్సీ వంటివి ఇవ్వకపోవడం


ఉపాధ్యాయులను కలతకు గురి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య,ప్రధాన కార్యదర్శి ఈ.వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి యం. సత్యనారాయణ రెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, యూటిఎఫ్ నాయకులు జయచంద్ర రెడ్డి, మండల శాఖ బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ కళాకారులకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే సంగీత విభావరి, ప్రముఖ వ్యక్తుల స్మరణ, సన్మాన కార్యక్రమాన్ని స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గాయకులు కోటేశ్వరరావు, శేషారత్నం ఆలపించిన సుమధుర గీతాలు అందర్నీ అలరించాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ మాసంలో బేతంశెట్టి కృష్ణమూర్తి, ఆర్‌డి నలిన్ దేవ్, ఎంవిఎస్ హరినాధరావు, కడియం శాంతి బాబు, పల్నాటి నాగేశ్వరరావు అద్దంకి హేమలత, రావినూతల ప్రేమ్ కిషోర్, గురించి వక్తలు ,వారు కళారంగానికి చేసిన సేవలు గురించి



స్మరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులకి ప్రభుత్వం నుండి ఏ విధమైన వసతులు కల్పించాలి, ఇంటి స్థలాలు, పెన్షన్, గుర్తింపు కార్డులు తదితర అంశాల మీద పెద్దలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాలాది మోహన్ ఎంవీఎస్ బాబురావు, సంజీవరెడ్డి, కోటేశ్వరరావు, వైయస్ దిగ్విజయ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వక్తగా జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం సెక్రటరీ అంగలకుర్తి ప్రసాద్ వ్యవహరించారు.



## ఆదిలక్ష్మి మృతదేహానికి ఎమ్మెల్యే ఉగ్ర ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక హనుమంతుడుపాడు పంచాయతీలోని మొరవారి పల్లి గ్రామంలో కనిగిరి ఏఎంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి తల్లి గాయం ఆదిలక్షమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆదిలక్షమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సింగిల్విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాయం తిరుపతిరెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, కత్తి తిరుపాలు, కాటేపల్లి ఆవులయ్య, అంకిరెడ్డి, పొనుగోటి వెంకటరామిరెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, ఎర్రం రెడ్డి రాములు, గంట ఆదినారాయణ రెడ్డి, ఎస్కే షఫీరా, ఎర్రం రెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాపర్ తీగ చోరి




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని ముటుకుల, నాయుడుపాలెం గ్రామ పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్‌లను గుర్తు తెలి యని వ్యక్తులు పగలగొట్టి, అందులోని కాపర్ తీగను దొంగిలించిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయంపై పుల్లలచెరువు ఎలక్ట్రికల్ ఏఈ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పుల్లలచెరువు ఎస్ఐ సంపత్ కుమార్ తెలిపారు. గ్రామస్తులు ఈ తరహా ఘటనలు తరచూ జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామాల్లో పోలీసులు పర్యవేక్షణ మరింత బలపరచాలని కోరుతున్నారు.